



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు 8


## మూసి పరివాహక ప్రాంతాలను

# సందర్శించిన కలెక్టర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలో వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో మూసి పరివాహక ప్రాంత ప్రజలను ఏప్పటికప్పుడు అప్రమత్తంగా చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం చాదర్‌ఘాట్ ప్రాంతంలోని మూసి నదిని ఆమె ప్రత్యేకంగా హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణతోకల్సి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో వర్షాలు అధికంగా కురుస్తున్న నేపథ్యంలో ఏగువకూడా అధికంగా వర్షాలు కురుస్తున్నందున హిమాయత్‌సాగర్ రిజర్వాయర్‌నందు ఇన్‌ఫ్లో 1300 క్యూసెక్కుల వర్షపు నీరు చేరడంతో 1391 క్యూసెక్కుల నీటిని మూసినదిద్వారా దిగువరకు మిగతా 2లో

## వర్షాల నేపథ్యంలో..

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జలమయమైన షిరిడి నగర్‌లో మైనంపల్లి హన్మంతరావు పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఇటీవల ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తు న్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల్లో ఏర్పడుతున్న వరద నీటి సమస్యలు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని మల్కా జిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జలమయమైన షిరిడి నగర్ కాలనీని ఆయన, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ తో కలిసి పర్యటించి సమస్యలను పరిశీలించారు. కాలనీలో ప్రజలు ఇబ్బంది పడకుండా వరద నీరు సాఫీగా బయటకు వెళ్ళేందుకు , బురద తొలగింపుకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని మైనంపల్లి హన్మంతరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, వెంకటేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షుడు నోరి సత్యమూర్తి, సీనియర్ నాయకులు బి కే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, బాబు, సత్యనారాయణ, నయూమ్ ఖాన్, పోతుల వినోద్ యాదవ్, గుండా నిరంజన్, బ్రహ్మయ్య, రాము, రామకృష్ణ, అరుణ్, సయ్యద్ మబ్బు,యాదగిరి, బాల్ రాజు యాదవ్, వైనాల ప్రవీణ్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలి

### పిఏసి ఛైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని పిఏసి ఛైర్మన్ అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్పల్లి(పార్ట్), వివేకానంద నగర్, హైదర్ నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్ల పరిధిలోని పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్, డీసీ గంగాధర్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ఇంజనీరింగ్ విభాగం , విద్యుత్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, స్ట్రీట్ లైట్స్ విభాగం అధికారుల తో కలిసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీ ఛైర్మన్ గాంధీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అన్నారు.విద్యుత్ విభాగం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల స్దాన భ్రంశం లో తీసుకోవాల్సిన విధివిధాలనులు పాటించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అన్నారు. అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్ అధికారులు కాలనీ లో చెట్ల కొమ్మలు తొలగించినపుడు వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడలని తెలియచేసారు.బాగ్ అమీర్ పెట్రోల్ బంక్ నుండి హైదర్ నగర్ మహేంద్ర షో రూమ్ వరకు సర్వీస్ రోడ్డు ను పునరుద్ధరించాలని, సర్వీస్ రోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన చెప్పటి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనిఆదేశించారు. హైదర్ నగర్ లోని మిత్ర హిల్స్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు రోడ్డు విస్తరణ మిగతా 2లో

# ఇక్కడ దోచుకునోడికి... దోచుకున్నంత...!

- అడిగేవారేరి... అంత ధైర్యమా..?
- కూకట్‌పల్లి జోన్‌లో యథేచ్ఛగా అక్రమ షెడ్ల నిర్మాణాలు
- అక్రమ షెడ్ల నిర్మాణాలపై చర్యలేవి..?
- టౌన్‌ప్లాన్ విభాగమే ఓ మాయాజలం
- చోద్యం చూస్తున్న జంట సర్కిళ్ల టౌన్ ప్లానింగ్ అధికారులు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :: కూకట్ పల్లి జంట సర్కిళ్లలో టౌన్‌ప్లానింగ్ విభాగంలోని కొందరి అవినీతి అధికారుల వ్యవహారం " దోచుకున్నోడికి దోచుకున్నంత" అన్న చందంగా తయారైందని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. కూకట్ పల్లి జంట సర్కిళ్లలోని అవినీతి అధికారులు కాసులకు కక్కుర్తిపడి అనుమతుల మాటున అడ్డగోలు అక్రమ నిర్మాణాలకు పచ్చజెండా ఊపుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. కొందరు అధికారులు లంచాలకు ఆశపడి గ్రేటర్‌లో జీహెచ్‌ఎంసీ ప్రణాళిక విభాగం అక్రమ షెడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారనే వాదన ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలు కూడా వీటిని పట్టించుకోవట్లేదు ఆరోపణలు ఉన్నాయి. ముసాపేట్, కూకట్ పల్లి సర్కిల్‌లో భారీ అక్రమ షెడ్లు, కమర్షియల్ షెటర్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. జంట సర్కిల్ పరిధిలోని కెపిహెచ్ బి, బాలాజీ నగర్, ఫతేనగర్, హైదర్ నగర్, కూకట్ పల్లి, బాలనగర్ డివిజన్లలో ప్రధాన రహదారుల వెంట, కాలనీల ముఖ్య కూడళ్లకు సమీపంలో కొందరు యజమానులు యథేచ్ఛగా వ్యాపార కమర్షియల్ షెడ్లను నిర్మిస్తున్నారు. అక్రమ షెడ్లను చేపట్టి కమర్షియల్ షాపులకు కిరాయిలకు ఇచ్చి లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జంట సర్కిళ్ల పరిధిలో భారీ అక్రమ షెడ్లు నిర్మిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు అందాల్సినవి అందిస్తే అటువైపు కన్నెత్తి చూడడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. జంట సర్కిళ్ల పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు అక్రమ షెడ్ల పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో బల్దియా ఆదాయానికి లక్షల్లో గండి పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని, తూ తూ మంత్రంగా కూల్చివేతలు చేపట్టినప్పటికీ నిర్మాణదారులు కాసులు చెల్లించి మళ్లీ నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారని ఆరోపణలు బహిరంగంగానే వెలువెత్తుతున్నాయి. స్థానికులు, సామాజికవేత్తలు అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ అక్రమ షెడ్లను కూల్చివేసి, అవినీతి అధికారులపై ఏసీబీ విజిలెన్స్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## తెలంగాణలో పిరమల్ ఫైనాన్స్ ఆధిపత్యం రూ.5,200 కోట్ల రుణ పోర్ట్‌ఫోలియో

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా అగ్రగామి ఆర్థిక సేవల సంస్థలలో ఒకటైన పిరమల్ ఫైనాన్స్, తెలంగాణలో తన స్థాయిని గణనీయంగా పెంచుకుంది. రాష్ట్రంలో కంపెనీ మొత్తం వ్యాపారంలో 10 శాతం వాటాతో, రుణ పోర్ట్‌ఫోలియో విలువ రూ.5,200 కోట్లకు చేరుకుంది. హోమ్ లోన్లు, ఆస్తిపై రుణాలు, వ్యాపార రుణాలు, నిరభ్యంతర వ్యాపార రుణాల విభాగాల్లో పెరుగుతున్న డిమాండ్‌తో, ఎక్కువమంది రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల మధ్య రుణాలు పొందుతున్నారు. కేవలం సిబిల్ స్కోరు కాకుండా, వ్యాపార ప్రాంగణాల పరిశీలన, ఆదాయం-ఖర్చుల అంచనా, చెల్లింపు సామర్థ్యం వంటి అంశాలను పరిశీలించడం వల్ల నాన్ పెర్ఫార్మింగ్ లోన్లు 1 శాతం లోపే నిలిచాయి. తెలంగాణ పిరమల్ ఫైనాన్స్ టాప్ 5 మార్కెట్లలో ఒకటిగా ఉండగా, 23 నగరాల్లో 29 శాఖల ద్వారా 44,000 మందికి పైగా కస్టమర్లకు సేవలందిస్తోంది. రాబోయే నెలల్లో




రిటైల్ బ్రాంచుల నెట్‌వర్క్ విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర విస్తరణపై చీఫ్ బిజినెస్ ఆఫీసర్ జగదీప్ మల్లారెడ్డి మాట్లాడుతూ "కస్టమర్ల అవసరాలను మైదాన స్థాయిలో అర్థం చేసుకుని, వారికి సరిపోయే పరిష్కారాలను అందించడమే మా బలం" అన్నారు. కస్టమర్ ఎంగేజ్‌మెంట్ వ్యూహంలో భాగంగా 'సమీక్ష' డిజిటల్ సిరీస్‌ను ప్రారంభించిన పిరమల్ ఫైనాన్స్, రుణ సహాయంతో విజయాలు సాధించిన సాధారణ కస్టమర్ల నిజజీవిత కథలను ప్రదర్శిస్తోంది. నటుడు బ్రహ్మాజీ హోస్ట్ చేస్తున్న ఈ సిరీస్ యూట్యూబ్, జియోహాట్‌స్టార్, సన్‌ఎన్‌ఎక్స్‌టి వేదికల్లో అందుబాటులో ఉంది. మార్కెటింగ్ హెడ్ అర్విండ్ అయ్యర్ మాట్లాడుతూ "సమీక్ష, చిన్న పట్టణాల ప్రజల పోరాటం, కలల సాధనను నిజజీవిత ఉదాహరణలతో చూపిస్తుంది. ఇది బ్రాండ్ అనుబంధాన్ని మరింత బలపరుస్తుంది" అన్నారు. దేశవ్యాప్తంగా 517 శాఖల నెట్‌వర్క్‌తో, 4.2 మిలియన్ కస్టమర్లకు సేవలందిస్తున్న పిరమల్ ఫైనాన్స్, 80% వ్యాపారం మెట్రోలకు సమీపంలోని టియర్ 2, టియర్ 3 ప్రాంతాల నుంచే సాధిస్తోంది. భౌతిక ప్రాతినిధ్యం, సాంకేతిక ఆధారిత విధానాలు, ప్రత్యక్ష స్థాయి అంచనాల మేళవింపుతో స్థిరపడ్డ, కొత్త మార్కెట్లలోనూ వృద్ధిని కొనసాగిస్తోంది.

## ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'బ్రెస్ట్ ఫీడింగ్ వీక్'

**- యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదులో ఇన్ఫర్మేషన్ సెషన్స్... - ప్రత్యేకంగా రూపొందించిన వీడియో సిరీస్..**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ప్రస్తుత ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్‌లో భాగంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సామాజిక చొరవతో ఒక విభిన్నమైన కథను చెబుతోంది. ఈ ప్రయత్నం జీవశాస్త్రానికి అతీతంగా, తల్లిపాలతో తల్లి-బిడ్డల శ్రేయస్సు కోసం సరళమైన కథనాలతో ఈ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ గురించి అవగాహన కల్పిస్తోంది. ఇది తల్లులకు మాత్రమే కాకుండా సమిష్టి బాధ్యత అనే విషయాన్ని ఫెర్నాండెజ్ హాస్పిటల్ హైలైట్ చేస్తుంది. ఈ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్‌లో భాగంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఆగస్టు 1 నుండి 7వ తేదీ వరకు వారం రోజుల ప్రచారాన్ని నిర్వహించారు. హైదరాబాద్ విశ్వ విద్యాలయంలో ఒక ప్రత్యేక ఔట్రీచ్ కార్యక్రమంలో తల్లిపాలు ఇవ్వడం పైన అపోహలు-వాస్తవాలపై ఇన్ఫర్మేషన్ సెషన్‌లు, తల్లిపాలు ఇచ్చే చిట్కాలు-పొజిషన్స్, బ్రెస్ట్ పంప్స్, పాల నిల్వ సమాచారంతో పాటు సిబ్బంది కోసం ఒక కళా పోటీ వంటి కార్యక్రమాలతో ఈ బ్రెస్ట్ ఫీడ్ వీక్ కొనసాగింది. ఇందులో ప్రధానంగా "బ్రెస్ట్ ఫీడింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వండి: స్థిరమైన మద్దతు వ్యవస్థను సృష్టించండి" అనే నేషనల్ థీమ్ ఆధారంగా.., ప్రతి తల్లిని ఆమె వైద్యుల నుంచి సమాజం వరకు, ఆమె ఆసుపత్రి గది మొదలు తన ఇంటి వరకు సంరక్షణ అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రచారంలో భాగంగా వైద్యులు, నర్సులు, మంత్రసానులు (%ఎఅఎంఇఅజవం%), ఫిజియోథెరపిస్టులతో పాటు కన్సల్టెంట్లు ఏడు రోజుల వీడియో సిరీస్ ద్వారా ఒక కీలక సందేశాన్ని ప్రచారం చేశారు. చనుబాలివ్వడంతో తల్లికి తన బిడ్డతో మొదటి, అత్యంత శక్తివంతమైన సంబంధాన్ని పెంచడం. ఈ సందర్భంగా ఫెర్నాండెజ్ హాస్పిటల్‌లోని నియోనాటాలజీ విభాగం లీడ్ కన్సల్టెంట్ మరియు హెడ్ డాక్టర్ తేజో ప్రతాప్ ఒలేటి మాట్లాడుతూ... "సాధారణంగా తల్లి-శిశువు బంధాన్ని సెలబ్రేట్ చేసుకుంటాం., కానీ దానిని నిలబెట్టుకోవడానికి అందరి భాగస్వామ్యం అవసరమని మర్చిపోతాము" అని తెలిపారు. "మీరు ఒంటరివారు కాదని చెప్పడానికి మార్గంగా ఈ ప్రచారం నిర్వహిస్తున్నాం. మేము మిమ్మల్ని చూసుకుంటాం, మీతో తోడుగా నిలబడతాము. అందరం కలిసి తల్లిపాలను ప్రోత్సహించడమే కాకుండా, దానిని ప్రారంభించే వ్యవస్థను నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము"ని పేర్కొన్నారు.

## మూసి పరివాహక ప్రాంతాలను సందర్శించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి :** వదలడంవల్ల మూసి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటికే మూసి లోతట్టు ప్రాంత ప్రజలను ఏప్పటిక ప్పుడు అప్రమత్తం చేస్తూ అన్ని బృందాలుకూడా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని ఆమె తెలిపారు. మూసి నది పరివాహక ప్రాంత ప్రజలు ,నగరంలోని లోతట్టు ప్రాంత ప్రజలు వర్షపు నీరు నిలిచే ప్రాంతాలు,విద్యుత్ సమస్యలు,డ్రైనేజీ సమస్యలు ,ట్రాఫిక్ అంతరాయం ఏమైన సమస్యలు తలెత్తితే, హెల్ప్ లైన్ నెం. 040-23202813,7416687878 అనే నెంబర్లకు కాల్ చేయాలని, అధికారులు సత్వరమే సహాయక చర్యలు అందించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, బల్దియా,పోలీస్,హైడ్రా అధికారులు నింతరం పర్యవేక్షణ చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. రామకృష్ణ, తహసిల్దార్లు సంధ్యా రాణి, అన్వర్ హుస్సేన్,నయిాముద్దీన్,పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలి

**మొదటి పేజీ తరువాయి :** పనులు చేపట్టాలని కోరారు.లేక్ వ్యూ బార్ నుండి నవోదయ కాలనీ మీదుగా ప్రేమ్ సరోవహార్ వరకు లింక్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ పనులు చేపట్టడం ద్వారా ప్రజలకు ట్రాఫిక్ కష్టాల నుండి ఉపశమనం లభిస్తుంది అని, విధి దీపాల సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని తెలియచేసారు. వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని కోరారు. మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకూడదు అని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎస్ఇ చిన్నా రెడ్డి, కూకట్ పల్లి సర్కిల్ ఈఈ గోవర్ధన్, టౌన్ ప్లానింగ్ ఎసిపి జీశాన్, విద్యుత్ అధికారులు ఏడిఈ లు మాణిక్యాలరావు, ప్రసాద్ మనోహార్, ఏఇ బిమలింగప్ప, ప్రశాంత్, స్ట్రీట్ లైట్స్ స్వప్న మరియు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి

-మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 8) : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలపై ఉందని బీజేపీ మండల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండలంలోని తంగడపల్లి, మడికట్టు గ్రామాల్లో బీజేపీ ఇంటింటా మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించి ప్రజలతో మమ్మేకం కావాలన్నారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, తాటికొండ కరుణాకర్‌గౌడ్, రామస్వామి, శ్రీకాంత్‌రెడ్డి,మాధవరెడ్డి, విక్రమ్‌రెడ్డి, ఎరుకల శ్రీనివాస్, మహేందర్, వెంకట్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, ఈశ్వర్, సిద్ధార్థ మహేందర్‌రెడ్డి, అనిల్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## అందరం సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలి

-ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ సూర్యప్రకాష్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 8) : నీకు నేను రక్షా నీవు నాకు రక్షా మనందరం దేశానికి రక్షా అని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ అన్నారు. శుక్రవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ చేవెళ్ల నగర శాఖ ఆధ్వర్యంలో వివేకానంద కళాశాల, కస్తూర్బాగాంధీ పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.... అన్నాచెల్లెలి బంధానికి ప్రతీక రాఖీ పండుగ అని అన్నారు. విద్యార్థులలో సోదర సోదరీమణి భావం, కులమత భేదం లేకుండా విద్యార్థుల్లో ఐక్యత భావం కోసం, సమాజం పట్ల మనమంతా ఒకటే కుటుంబం అనే భావంతో ఉండాలన్నారు. విద్యార్థులకు మన సాంస్కృతి, సంప్రాదయాలను తెలియజేసేందుకు రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మనలో ఎవరికి ఆపద వచ్చిన అందరం కలిసిమెలిసి పోరాడాలని, అన్నాచెల్లె, అక్కాతమ్ముడు అనే భావంతో మెలగాలన్నారు. ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నిఖిత, మల్లేశ్, జైపాల్, నితీష్,హారిక, విద్యార్థి నాయకులు తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 08): ఆమనగల్లు పట్టణంలో శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ దొంతు శ్రీను వాస్ ఆధ్వర్యంలోశుక్రవారం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా మందిరంలో శ్రీ వరలక్ష్మీ వ్రతాలను మహిళా భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందిర పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి , ఆలయ నిర్వాహకులు మందిరాన్ని విద్యుత్ దీపాలు ,పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. అనంతరం మహా మంగళహారతి, వ్రతాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొంతుపుల్లయ్య, దొంతు విశ్వనాథం, సంజీవ్ కుమార్, నా గిల్ల లింగం (చంటి), కృష్ణారెడ్డి, కాసోజురాము,నాగిళ్ల శంకర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ఆత్మ సంతృప్తి

## అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సేవా కార్యక్రమాలతో ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అన్నారు. శుక్రవారం బషీర్ బాగ్ లో రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ ప్రథమ వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిరుధ్ గుప్తా మాట్లాడారు రాధే రాధే గ్రూప్ స్థాపించి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొనే అవకాశం లభించిన నా అదృష్టాన్ని మాటల్లో వర్ణించలేనన్నారు. రాధే రాధే గ్రూప్‌కు చెందిన సతీష్ గుప్తా, జగత్‌నారాయణ్ అగర్వాల్, రామ్ ప్రకాష్ జీ అగర్వాల్, మహేష్ అగర్వాల్ ఈ కుటుంబంతో అనుబంధం ఏర్పరచుకునే ఈ గొప్ప అవకాశాన్ని తనకు కల్పించడం అదృష్టమన్నారు. ఒక రోజు అన్నదానం చేయడం సాధ్యమే కానీ రోజూ చేయడం దాదాపు అసాధ్యం అని, కానీ రాధే రాధే గ్రూప్ ఈ అపోహను తొలగించిందన్నారు. రాధే రాధే గ్రూప్‌ను ఎంత ప్రశంసించినా తక్కువే అని అనిరుధ్ పేర్కొన్నారు.

రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భావోద్వేగానికి గురైన గ్రూప్ కన్వీనర్ సతీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ ఈ గ్రూప్‌లో 'నేను' అనే భావన కాకుండా 'మనం' అనే భావన జాగృతమైంది. ఈ సందర్భంగా రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ కన్వీనర్ రామ్ ప్రకాష్ అగర్వాల్ మాట్లాడుతూ "అన్నదానం వల్ల ఎంత ప్రయోజనం కలిగిందో ఆ దేవుడికే తెలియాలి, కానీ మాకు కలిగిన వ్యక్తిగత ప్రయోజనం ఏమిటంటే, ఈ నెపంతో 'రాధే రాధే' అని జపిస్తూ భగవంతుని స్మరించుకునే అవకాశం మాకు లభించిందని అన్నారు.జీవిత మార్గం మరింత సులభమైంది.. ఇది భగవంతుడి ఆదేశమే అని రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ కన్వీనర్లలో ఒకరైన మహేష్ అగర్వాల్ అన్నారు.రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ తన ప్రథమ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం అంతా దేవుడి దయ మరియు మా పూర్వీకుల ఆశీర్వాదమే. ఇది మాకు గర్వకారణమైన క్షణం," అని రాధే రాధే గ్రూప్ హైదరాబాద్ కన్వీనర్ జగత్‌నారాయణ్ అగర్వాల్ తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సభ్యులు సతీష్ గుప్తా, రామ్ ప్రకాష్ అగర్వాల్, సునీతా అగర్వాల్, జగత్ నారాయణ్ అగర్వాల్, రాజ్‌కుమారి అగర్వాల్, ఇ-జగన్ చంపాపేట్, శ్యామ్ సుందర్ అగర్వాల్, భగత్‌రామ్ గోయల్, నందకిషోర్ దహిమా, సంజయ్ గోయల్, కిరణ్ గోయల్, దీపక్ అగర్వాల్, ప్రీతికా అగర్వాల్, రాజేష్‌జీ యోగా సర్జీ, సురేష్ డాల్మియా తదితరులు పాల్గొన్నారు.

# రెసోనెన్స్, టాగ్‌హైవ్ 'రెసో-స్మార్ట్' ప్రారంభం

## స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ లక్ష్యం,- ఇరవై వేల మంది విద్యార్థులకు లబ్ధి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: జేఈఈ, నీట్ కోచింగ్‌లో అగ్రగామి రెసోనెన్స్, శామ్‌సంగ్ మద్దతు ఉన్న ఎడ్‌టెక్ కంపెనీ టాగ్‌హైవ్ తో కలిసి స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ కోసం 'రెసో - స్మార్ట్'ను ప్రారంభించింది. ఇది కృత్రిమ మేధ ఆధారిత లెర్నింగ్ ప్రోగ్రాం. ఈ మేరకు సోమాజీగూడలోని హోటల్ మెర్క్యురీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ, సాంకేతిక రంగంలో ఇది ఒక ముందడుగు అన్నారు. కృత్రిమ మేధ తరగతి గదుల్లో నేర్పే విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో ఇరవై వేల మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుందన్నారు. విద్యా రంగంలో సాంకేతిక విప్లవం అనవచ్చున్నారు. 'రెసో-స్మార్ట్' కేవలం సాంకేతికత మాత్రమే కాదని, ఇది విద్యార్థుల అధ్యయన విధానంలో ఒక సంపూర్ణ మార్పునకు నాంది అన్నారు. ప్రతి తరగతి గదిలో అడాప్టివ్ లెర్నింగ్‌ను తీసుకు రావడానికి రూపొందించామన్నారు. ఇది రెసోనెన్స్ విద్యా నైపుణ్యం, టాగ్‌హైవ్ కృత్రిమ మేధ సాంకేతికతతో విద్యార్థులకు అనుకూలంగా డేటా ఆధారిత విద్యా వాతావరణాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రెసోనెన్స్ తరగతి గదులలో సమగ్రంగా చేర్చనున్నామని తెలిపారు. జేఈఈ, నీట్ అభ్యర్థుల లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉండనుందన్నారు. విద్యార్థులు మేధస్సుతో కూడిన అభ్యాస పద్ధతులకు చేరువవుతారన్నా రు. ఇది వారి భావనాత్మక అవగాహనను మెరుగుపరచడం, ప్రదర్శనను మెరుగుపరచడం, పరీక్షలకు సిద్ధంగా ఉండేలా చేయడం వంటి ప్రయోజనాలను కలిగించనుందని వివరించారు. ఇన్నేళ్లుగా రెసోనెన్స్‌లో వినూత్నత ఆధారిత విద్యను నమ్ముతూ ముందుకు సాగుతున్నామన్నారు. టాగ్‌హైవ్ కలిసి రెసో-స్మార్ట్ ను అందుబాటులోకి తేవడం ద్వారా




వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా, ప్రభావవంతమైన విద్యను అందించాలన్న మా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. కృత్రిమ మేధ అందించే తక్షణ విశ్లేషణలు,తెలివైన అభిప్రాయాల తో మా విద్యార్థులు విద్యలో అత్యుత్తమత సాధనకు మరింత సిద్ధంగా మారతారన్న విశ్వాసం ఉందన్నారు. ఈ సందర్భంగా టాగ్‌హైవ్ వ్యవస్థాపకులు, సీఈఓ పంకజ్ అగర్వాల్ మాట్లాడుతూ యువ విద్యార్థుల చేతుల్లో ఆధునిక కృత్రిమ మేధ సాధనాలు పెట్టేందుకు రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్లతో చేతులు కలపడం గర్వంగా ఉందన్నారు. టాగ్‌హైవ్ రూపొందించిన కృత్రిమ మేధ పరిష్కారాలు విద్యను మరింత సమగ్రంగా, అనుకూలంగా, ఫలితాల దిశగా నడిపేలా ఉంటాయన్నారు. రెసో-స్మార్ట్ ద్వారా భవిష్యత్ విద్యను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు.

**రెసో-స్మార్ట్ ముఖ్య లక్షలక్షణాలు:** కృత్రిమ మేధ ఆధారిత కన్సాలిడేషన్: విద్యార్థులు సుదీర్ఘ కాలం గుర్తుంచుకునేలా అల్గోరిథంలతో రూపొందిన స్మార్ట్ టూల్స్ ఎఐ ఆధారిత ప్రశ్నాపత్రాలు: ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయి, నేర్చుకునే వేగానికి అనుగుణంగా వ్యక్తిగత మూల్యాంకనాలు రియల్-టైమ్ ప్రదర్శన విశ్లేషణ: ప్రతి విద్యార్థి బలాలు, బలహీనతలపై ఎప్పటికప్పుడు లోతైన విశ్లేషణ, లక్ష్య సాధన కోసం ప్రత్యేక దృష్టి అడాప్టివ్ క్విజ్ సిస్టమ్: ప్రతి విద్యార్థి విద్యా ప్రయాణానికి అనుగుణంగా మూల్యాంకన విధానం, ఎవరూ వెనుక పడకుండా ఉండడమే లక్ష్యం

# విజయవాడ హైవేపై భారీ ట్రాఫిక్ జామ్




హయత్ నగర్, మేజర్ న్యూస్: విజయవాడ హైవే పై శుక్రవారం భారీ ట్రాఫిక్ జామ్ అయ్యింది. మూడు రోజులు సెలవులు రావడంతో జనం గ్రామాల్లోకి వెళ్తుండటంతో రోడ్లన్నీ రద్దీగా మారాయి. హయత్ నగర్ బస్ స్టాప్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ క్లియర్ కు చర్యలు తీసుకున్నారు.

# సింగిడి..సందడి!!



ముషేరాబాద్ మేజర్ న్యూస్ :సింగిడి సందడి విశేషాలను సంస్థ అధ్యక్షులు డీ ఆర్ కే విశ్వకర్మ ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సహకారంతో సింగిడి సాంస్కృతిక సంస్థ నిర్వహించిన 3వ నృత్యాంగాణ కార్యక్రమంలో కెనడా కు చెందిన మేరీ ఎలాంగోవణ్, హంగ్ కాంగ్ చెందిన రూప కిరణ్, దుబాయ్ నుండి శ్రీ ప్రణవి చింతలపూడి, కొలకత నుండి కుమారి యాజ్ఞ సేని సర్కార్ ఒడిస్సి మణిపూరి, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన మైథిలి నృత్యవిన్యాసాలతో వేదిక హోరెత్తిపోయింది. ఇందులో భాగంగా భారత రత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ స్మృత్యార్థం, రాజీవ్ స్మృతి పురస్కారాలను, నృత్య గురువులు డా. కిరణ్మయి బోనాల, శ్రీమతి రమణి సిద్ధి, కొక విజయలక్ష్మి, రాజీవ్ ప్రతిభ పురస్కారాలు కుమారి మైథిలి అలాగే దుబాయ్ కు చెందిన శ్రీ ప్రణవి చింతలపూడి అందుకున్నారు. ముఖ్య అతిథి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ, అధ్యక్షులు శ్రీ పటేల్ రమేశ్ రెడ్డి విశిష్ఠ అతిథి, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, గౌరవ అతిథులు తెలంగాణా భాషా సాంస్కృతిక, సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, స్విజార్లండ్ కు చెందిన,ఇండియన్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ వేదాంతం కిరణ్ , సింగిడి సాంస్కృతిక సంస్థ అంతర్జాతీయ అధ్యక్షులు సుందర ఉపాసన-దుబాయ్,ఇటలీ కి చెందిన శ్రీ కిషోర్ యాదవ్ చేతుల మీదుగా,నర్తకీమణులు శ్రీమతి మేరి ఇలాంగోవాన్, శ్రీమతి ఇందిర పరాశరం, రూప కిరణ్, యాజనసెని సర్కార్, నృత్యాంగాణ పురస్కారాలను అందుకున్నారు.

# గెలుపు మనదే... పట్టుదలతో పని చేయండి

## బూత్ స్థాయి నాయకులకు మంత్రుల సూచన



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలన్ని పరిష్కరించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంది. మనం చేయాల్సిందల్లా కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో హస్తం గుర్తు విజయానికి ప్రతీ ఉక్కరు పట్టుదలతో కృషి చేయాలని మంత్రులు పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. డివిజన్ పరిధిలోని హెచ్‌ఎఫ్‌నగర్‌లో గల మల్టీలెవల్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన బూత్ కమిటీ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కుంట పడిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుంది అలాగే అనేక సంక్షేమ పథకాలను అమలు పరుస్తు తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఇందులో భాగంగా లేని వారిని గుర్తుంచి అర్హులైన ప్రతీ కుటుంబానికి రేషన్ కార్డు అందజేయడం దీనికి నిదర్శనం అని ఆయన గుర్తు చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీకృష్ణానగర్‌లో కురిసిన వర్షానికి స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం రావడంతో వెంటనే 65 లక్షల నిధులతో మరమత్తు పనులకు శ్రీకారం చుట్టాము, కాలేశ్వరం అని బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు దుర్వినియోగం చేసింది. సంక్షేమ పథకాల ఫలాలను తమ పార్టీ వారికి మాత్రమే ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం లక్షల రూపాయాల నిధులను వృదా చేసినట్టు కాకుండా అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తుందని హామీ ఇచ్చారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మనోభావాలను గౌరవిస్తు తెలంగాణ రాష్ట్రాన్ని కానుకగా ఇచ్చిన నాయకురాలు సోనియా గాంధీ అలాగే గ్యాస్, ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్ లాంటి పథకలాను ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తుందని స్పష్టం చేశారు. కార్యకర్తల సూచనలను గౌరవిస్తు పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులందరికి తగిన గుర్తింపు లభిస్తుంది. గత బీఆర్ఎస్ 10 యేండ్ల పాలనలో ఖజనా కాళీ అయినా ప్రజల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందకు వెల్తుందని స్పష్టం చేస్తు ఇటీవల కంటోన్మెంట్‌ను గెలుచుకున్నాము, నేడు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో హస్తం జెండా ఎగురవేసి పార్టీని పటిష్టం చేద్దాం అని సూచించారు. ఈ కార్యక్రమంలో శాఖల చైర్మెన్లు మాల్ రెడ్డి రాంరెడ్డి, అనిల్ కుమార్, సీనియర్ నాయకులు నవీన్ యాదవ్, సంజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమ్స్‌లో 4 కోట్ల హెచ్ .ఎం.డి.ఏ నిధులతో సుందరీకరణ పనుల కోసం భూమి పూజ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నిమ్స్ ఆసుపత్రి ప్రాంగణాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దే సుందరీకరణ పనుల కోసం ఈ రోజు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్స్ డైరెక్టర్ ప్రొ. నగరి బీరప్ప, అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యానవన శాఖ) దోనెపూడి చక్రపాణి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రణీత్ కౌర్ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ హెచ్ .ఎం డి. ఏ ?4 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆసుపత్రి ప్రాంగణాన్ని మరింత పచ్చదనంతో, ఆహ్లాదకర వాతావరణంతో, ఆధునిక రూపంలో తీర్చిదిద్దనున్నారు. ఈ సందర్భంగా ప్రొ. బీరప్ప మాట్లాడుతూ,హెచ్ .ఎం డి. ఏ అధికారులకు, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నిమ్స్ అదనపు మెడికల్ సుపెరింటెండెంట్ డా. లక్ష్మీ భాస్కర్, ఆర్ఎంఓలు డా. జీషనుద్దీన్, డా. సాయి నిఖిల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు డివిజన్ వ్యాప్తంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏటా కార్పొరేటర్ స్థానిక మహిళలతో కలిసి సామూహిక పురతాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.లక్ష్మీదేవిని వేద పండితుల సమక్షంలో శాస్త్రోక్తంగా పూజించి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని అమ్మవారిని వేడుకొన్నారు.

## మట్టి గణపతి రాఖీలు కట్టి భక్తిని చాటిన జాగృతి అభ్యుదయ సంఘం హరిత సైన్యం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఆగష్టు నెలలో రానున్న వినాయక చ తుర్థిని పురస్కరించుకొని జాగృతి అభ్యుదయ సంఘం హరిత సైన్యం వినూత్న కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు. వర్షాకాలం ఆగష్టు నెలలో కూడా రోహిణి కార్తెను తలపించే ఎండలు కాస్తు చెమటలు పడుతూ విపరీతమైన ఉక్కపోత వాతావరణాన్ని భరించలేకున్నామని, తమ వంతు బాధ్యతగా తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వాతావరణ సమతుల్యతకు తామంతా పూనుకుంటామని, ఈ సంవత్సరం వినాయక చవితిని పర్యావరణ ప్రియంగా జరుపుకుంటామని, మన సనాతన హిందూ సంప్రదాయం అయిన మట్టి గణపతిని మా ఇంట్లో పూజించుకుంటామని తమ నిర్ణయాన్ని ప్రకటిస్తు వినాయకుడి పట్ల వారికున్న అచంచలమైన భక్తిని ప్రదర్శిస్తు జాగృతి కార్యాలయంలోని పర్యావరణ మట్టి గణపతి విగ్రహానికి రాఖీలు కట్టి లంబోదరునికి జేజేలు పలికారు. వినాయక నవరాత్రులు కూడా ఎటువంటి కాలుష్య కారక వస్తువులు వాడమని, ప్రత్యేకించి ఒక్కసారి వారి పారేసిన ప్లాస్టిక్ జెండాలు, అలంకరణ సామాగ్రి, సంచులు వాడబోమని, అన్నదానం చేసే క్రమంలో క్యాన్సర్ కారక ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో శ్రమ అనుకోకుండా తిరిగి వాడుకునే స్టీల్ ప్లేట్లు, గ్లాసులు వాడుకుంటామని, విగ్రహాన్ని పసుపు, కుంకుమ, బియ్యం, పండి తదితర సహజరంగులు, పూలు,పత్రి,పండ్లతోనే అలంచరించుకుని మా జీవితంలో ఎటువంటి విఘ్నాలు కలగకుండా చూడమని గణపతిని మొక్కుతామని అన్నారు. కాలుష్య కారక కలర్ వినాయక విగ్రహమే కావాలని మారం చేసి తల్లిదండ్రులను బాధ పెట్టకుండా ప్రకృతి పండుగైన వినాయక చవితిని సంప్రదాయ బద్ధంగా జరుపుకుంటామని ముందుకొచ్చిన చిన్నారులను జాగృతి అభ్యుదయ సంఘం హరిత సైన్యాన్ని స్ఫూర్తిగా తీసుకొని పిల్లలు, పెద్దలందరు పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలని, పోటీలు పడే వినాయక మండపాల నిర్వాహకులు విగ్రహం ఎత్తులో కాకుండా అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, సేవా కార్యక్రమాల్లో పోటీ పడడం వలన మన జల వనరులకు సమాజానికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా భావన శ్రీనివాస్ తోటి హిందూ భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మారెళ్ల దుర్గాప్రసాద్, చెర్రి, ప్రీతి, క్రితిక, దీక్షిక, గోమయి, పవిత్ర, హర్షిత, విఘ్నేష్, బాలు, మహేష్, రామ్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు 'సీఎంఆర్ఎఫ్' చెక్‌ల పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న మల్కాజిగిరి, మౌలాలి డివిజన్లకు చెందిన పలువురు లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అమంజూరు చేసిన చెక్కులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు. వీరిలో మౌలాలి డివిజన్ కు చెందిన లక్ష్మికి రూ 60,000, అజ్జుకు రూ 54000, కమర్ బేగం కు రూ 15,500, మల్కాజిగిరి డివిజన్ కు చెందిన వీరేశం కు రూ 18000, మునర్వలి మహమ్మద్ కు రూ 60,000, కైరునిసా బేగం కు రూ 42,000, సరితకు రూ 30,000, పద్మకు రూ 60,000, మనీషా కు రూ 9,500 మంజూరైనాయి. సీఎంఆర్ ఎఫ్ ద్వారా తమకు ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, సహకరించి న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ ఉస్మాన్, అమీనుద్దీన్, జేఏసీ వెంకన్న, ఉష శ్రీ ,జోగు శ్రీనివాస్, వంశీ ముది రాజ్, శ్రీనివాస్ గౌడ్, హేమంత్ పటేల్, నవాబ్, మహేష్, మారుతి ప్రసాద్, దినేష్, రాజశేఖర్ రెడ్డి జనార్ధన్, సతీష్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.


**సమస్యలు పరిష్కరించాలని వినతి...** మౌలాలి డివిజన్ పరిధిలోని శంకరయ్య నగర్ కాలనీలో మంచి నీటి పైపులైన్ ఏర్పా టు, డ్రైనేజీ పైపులైన్ డైవర్షన్, నాలా సమస్య పరిష్కారం, చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు శుక్రవారం ఎమ్మెల్యే రాజశేఖ ర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను సంబంధిత శాఖల అధికారుల తో మాట్లాడి పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ నిచ్చారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: భారీ వర్షాల కారణంగా నరసరావుపేట డివిజన్లో సమస్యలు ఎదుర్కొనే లోతట్టు ప్రాంతాలను శుక్రవారం స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్లపైకి పొంగుతున్న డ్రైనేజీ మురుగునీటి సమస్యపై హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అండ్ ఎస్ బి అధికారులకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా శైలజపురి కాలనీ, కాస్మోపాలిటన్ కాలనీ లో డ్రైనేజీ వ్యవస్థ పొంగి కింద ఉన్న వీకర్ సెక్షన్ కాలనీలోకి పారుతుందని దక్షిణమే సమస్యను పరిష్కరించాలని సూచించారు.

## పేదింటి ఆడబిడ్డ వివాహానికి సాయం



హయత్ నగర్, మేజర్ న్యూస్: పేరేంటి ఆడబిడ్డ వివాహానికి ఉప్పల పౌండేషన్ ఆధ్వర్యంలో సాయం అందించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిరాల గ్రామానికి చెందిన గుండా విజయలక్ష్మి తిరుపతయ్య కుమార్తె వివాహానికి పుస్తే మెట్టెలు, చీర గాజులను డిపిసిసి ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా కొడుకు ఉప్పల సాయి తేజ అందజేశారు.

## భరతనాట్యగురువు రాగరంజనికి 97వ అవార్డు!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః10ఆగస్టు ఆదివారం తెలంగాణసారస్వత పరిషత్ లో శిఖరం ఆర్ట్ థియేటర్స్ వ్యవస్థాపకులు జి.క్రిష్ణ ఆధ్వర్యంలో 'శ్రావణ నాట్య సౌరభం' కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో రాగనాట్యాలయ వ్యవస్థాపకులు భరత నాట్య గురువు రాగరంజని గౌరవ అతిథిగా హాజరవుతున్నారు. ఈ వేడుకలో నృత్యగురువు గాయని రాగరంజని 97వ అవార్డును తీసుకుంటున్నారు. ఈ వేడుకలో రాగరంజని పాటలను ఆలపించనున్నారు. 100 అవార్డులు తీసుకోవాలనే తన లక్ష్యానికి రాగరంజని మరింత చేరువ అయ్యారు. సాంస్కృతిక సంబరాలను పండుగలా జరుపుకోవడం తనకు ఆనందంగా ఉందని రంజని ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. కళకు తాను అంకితం కావడం దైవ కృప అని ఆమె అన్నారు.

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని మల్కాజిగి రి డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తాలో గల శ్రీ లక్ష్మీ సహిత వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా ప్రారంభ మైనాయి. ఈ సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని కార్పొరేటర్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొ ని, వెంకన్న స్వామి ఆశీస్సులు తీసుకున్నారు .ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేటర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర్, నాని, చారీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకన్న స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆనంద్ బాగ్ వెంకటేశ్వర స్వామి దేవాలయం బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని శుక్రవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ తో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి వెంకటేష్ యాదవ్, బి కే శ్రీని వాస్, గుండా నిరంజన్, వివిధ డివిజన్ ల అధ్యక్షులు నోరి సత్యమూర్తి, పోతుల

**ప్రత్యేక పూజకు హాజరైన మైనంపల్లి హన్మంతరావు**



వినోద్ యాదవ్,సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ సంతోష్ రాందాస్, బాబు, సత్యనారాయణ, ఆలయ డెవలప్ మెంట్ కమిటీ సభ్యులు సానాది శంకర్, కుమార్, గణేష్, సురేష్ సింగ్, చారి, ఇస్త్రారీ, దేవేందర్ బ్రహ్మ య్య, బాలరాజుయాదవ్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.

# రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025లో కీర్తిలాల్స్‌కి ప్రత్యేక అవార్డ్



హైదరాబాద్,మేజర్ న్యూస్: ప్రముఖ వజ్రాభరణాల సంస్థ కీర్తిలాల్స్ కి రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డ్స్ 2025 లో ప్రత్యేక అవార్డ్ లభించింది. ఈ మేరకు జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సంవత్సరపు సహజ వజ్ర చెవిపోగులు (నేచురల్ డైమండ్ ఇయర్ రింగ్స్ ఆఫ్ ది ఇయర్) అవార్డును అతిథులైన ప్రమోద్ మెహతా, పులికిట్ మెహతా చేతుల మీదుగా కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యువలరీ రంగంలో ప్రతిష్టాత్మకంగా పేరుగాంచిన రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డులలో 2025 లో సహజ డైమండ్ చెవిరింగుల విభాగంలో అవార్డు లభించడం ప్రత్యేక గుర్తింపుగా చెప్పారు. భారతదేశం యొక్క ప్రధాన ఆభరణాల బ్రాండ్స్ గా కీర్తిలాల్స్ కి జరిగిన సత్కారం అన్నారు. ఈ గుర్తింపు ఆభరణాల హస్తకళ, ఆవిష్కరణలలో రాణించడానికి బ్రాండ్ యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుందన్నారు. కీర్తిలాల్స్ అభిరుచి మరియు హస్తకళకు గుర్తింపు పొందడం ఈ అవార్డు తో తమ బృందం యొక్క కృషి దూర దృష్టికి నిదర్శనం అని, తమ కస్టమర్లు ఇష్టపడే మరియు విశ్వసించే సున్నితమైన ఆభరణాలను సృష్టించడం కొనసాగించడానికి తాము పునరంకితమవుతామని చెప్పారు. ఈ రిటైల్ జ్యువెలర్ ఇండియా అవార్డుల కార్యక్రమంలో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన ఆభరణాల పరిశ్రమ నాయకులు, డిజైనర్లు మరియు చేతివృత్తుల వారు పాల్గొన్నారు.

# చిత్రపురి నివాసితుల శ్రేయస్సుకు దత్త శత చండీ యాగం

**▶▶ యాగ బ్రహ్మ డా.మన్యురింద్ర శర్మ ఆధ్వర్యంలో మహాకాళి, మహా లక్ష్మి, మహా సరస్వతీ త్రిమూర్త్యాత్మిక చండికా పరమేశ్వరి దేవి శత చండీ యాగం**

**▶▶ యాగ కర్తలు: చిత్రపురి అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, సెక్రటరీ సత్యనారాయణ దోర, కమిటీ సభ్యులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలుగు సినీ పరిశ్రమలో ఘనంగా శత చండీ యాగం నిర్వహిస్తున్నారు. ఈ యాగం తెలుగు సినీ వర్కర్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, ఈ పవిత్ర కార్యక్రమాన్ని డా. ఎం.ప్రభాకర్ రెడ్డి చిత్రపురి కాలనీలో చిత్రపురిలో నివసిస్తున్న అందరి శ్రేయస్సు దృష్ట్యా నూతనంగా నిర్మిస్తున్న సఫైర్ సూట్ ద్విగజయార్థం శత చండీ యాగం యాగ కర్తలు చిత్రపురి అధ్యక్షుడు అనిల్ కుమార్ వల్లభనేని, సెక్రటరీ సత్యనారాయణ దోర, కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించి, శక్తి స్వరూపిణి పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం లో చిత్రపురి అధ్యక్షులు అనిల్ కుమార్ వల్లభనేని, హైమాంజలీ అనిల్ కుమార్ పాల్గొన్నారు. గురువారం ప్రారంభమైన శత చండీ యాగం యాగశాల ప్రారంభించారు. చిత్రపురి కాలనీ పాత ఆఫీస్ వద్ద ఉన్న వినాయకుని గుడి దగ్గర ఈ యాగ కార్యక్రమం జరుగుతుంది. ఈ యాగంలో చిన్ని చిన్న పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, చిత్రపురిలోని ప్రతి ఇంటి నుంచి పాల్గొనవచ్చని, ప్రతిఒక్కరు హాజరై కార్యక్రమం లో పాల్గొనాల్సిందిగా నిర్వాహకులు కోరారు. పూజాకార్యక్రమాలన్నీ సంప్రదాయబద్ధంగా. వేద పండితుల సమక్షం లో జరుగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

# కిమ్స్ ఆస్పత్రికి ఐఎంఏ నుంచి ఏఎంఆర్ స్మార్ట్ హాస్పిటల్ అవార్డు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కొండాపూర్ లోని కిమ్స్ ఆస్పత్రికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) వారి నుంచి ప్రతిష్టాత్మకమైన ఏఎంఆర్ స్మార్ట్ హాస్పిటల్ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అత్యాధునిక యాంటీమైక్రోబయల్ విధానాలు అమలుచేయడంలో నిబద్ధతకు గాను ఈ అవార్డు ప్రకటించారు. అత్యాధునిక యాంటీ మైక్రోబయల్ స్టివార్డ్‌షిప్ (ఏఎంఎస్), ఇన్ఫెక్షన్ల నిరోధం,నియంత్రణ (ఐపీసీ) వ్యూహాలను ఆస్పత్రిలో సమర్థంగా అమలుచేస్తున్నారు. తద్వారా యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) ముప్పు పెరగకుండా చూడడంతో పాటు రోగుల భద్రతకు పెద్దపీట వేస్తున్నారు. రెండు సంవత్సరాల పాటు చెల్లుబాటయ్యే ఈ సర్టిఫికెట్‌ను తాజాగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రి రీజనల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సుధీర్ విన్నమాల మాట్లాడుతూ, “ఐఎంఏ వారి ఏఎంఆర్ స్మార్ట్ హాస్పిటల్ సర్టిఫికేషన్ రావడం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఇదే మొదటి సారి కావడం మాకు గర్వకారణం. కిమ్స్ ఆస్పత్రుల గ్రూపులో కూడా ఇదే తొలి సర్టిఫైడ్ ఆస్పత్రి. యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ లాంటి అంతర్జాతీయ ఆరోగ్య సమస్యలపై పోరాడడం, అందుకు వైద్యపరమైన నైపుణ్యంతో పాటు సమర్థ యాజ మాన్య పద్ధతులు పాటించడంలో చూపిన నిబద్ధత వల్లే ఈ గుర్తింపు లభించిందని తెలిపారు.



INDIAN MEDICAL ASSOCIATION
HEADQUARTERS, NEW DELHI-110002

Certificate

Date of Issue: 04/08/2025
Certificate No.: 009

KIMS Hospitals
Kondapur, Telangana 500084
has been certified as
IMA AMR Smart Hospital
The hospital has been assessed and found to comply with IMA AMR Standards that align with the international AMR stewardship guidelines.
This certificate is valid for a span of two years.

Dr Dilip Bhanushali, National President, IMA
Dr Sarbari Dutta, Honorary Secretary General, IMA
Dr Narendra Saini, Chairman, IMA AMR Committee

# నిరుపేదల వైద్య సేవలకు సహకారం

**ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్‌లోని మాణికేశ్వరి నగర్‌కు చెందిన కోడాది పర్నిక, ఏసీఎస్ నగర్‌కు చెందిన కే. సుధాకర్‌లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్.ఓ.సి. పత్రాలను సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమన్వయకర్త రాజ సుందర్, పరికిబండ మాజీ సర్పంచ్ అర్జున్, మనోహరాబాద్ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్, శేఖర్ గౌడ్, స్థానిక నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

# మహిళలు కాన్ఫిడెంట్‌గా ఉండాలి

**- బాలీవుడ్ నటి వామికా గబ్బి**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: మహిళలు కాన్ఫిడెంట్‌గా ఉన్నప్పుడే ఏదైనా సాధించగలుగుతారని బాలీవుడ్ తార వామికా గబ్బి అన్నారు. బంజారామిల్స్‌లోని తాజ్ దక్కన్ హొటల్‌లో ఆమె శుక్రవారం మిస్ ఇండియా యూకే ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా వామికా తాను నటించిన తెలుగు నటుల్లో అడవి శేష్ మంచి నటుడని, తనతో నటించడంతో ఎంతో ఆనందంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు స్టార్ డస్ట్ పేజెంట్స్ ప్రతినిధులు సత్య, క్రాంతి, సాయి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని సాంస్కృతిక వారసత్వాన్ని, ప్రతిభను, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు మిస్ ఇండియా యూకే ప్రాజెక్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ఏడాది పొడుగునా సాగుతుందని ఇందులో భాగంగా తొలుత మిస్ తెలుగు యూకే, మిస్ తమిళ యూకే, మిస్ కన్నడ యూకే, మిస్ మలయాళం యూకే పోటీలు నిర్వహించబడతాయి అని అన్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు నగదు బహుమతులతో పాటు, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు. త్వరలోనే ఈ మిస్ ఇండియా యూకే ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్ తో పాటు ప్రమోషన్ వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పేజెంట్ లో అందాల పోటీలే కాకుండా దక్షిణ భారతీయుల సాంప్రదాయాలను ప్రపంచ వేదికకు పరిచయం చేసేందుకు ఈ సరికొత్త కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వివరించారు.

# బండి సంజయ్‌కి రాఖీ కట్టిన గీతా మూర్తి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాజ్ భవన్ రోడ్డు లో గల దిల్ కుష్ అతిథి గృహంలో కేంద్ర గృహ శాఖా సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిట్ ఎదురుగా కేసీఆర్ పాలన లో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం లో మీడియా తో మాట్లాడారు. ఈ క్రమంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ గారు, ఇతర బీజేపీ నేతలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. అంతకు ముందు పెద్ద సంఖ్య లో బీజేపీ కార్య కర్తల తో బండి సంజయ్ కుమార్ గారు ర్యాలీ గా దిల్ కుష్ అతిథి గృహం కు తరలి వెళ్ళారు. రక్షా బంధన్ పండుగ సందర్భంగా గీతా మూర్తి ఈ రోజు బండి సంజయ్ కుమార్ కు రాఖీ కట్టారు. కేసీఆర్ ఇలా ఫోన్ ట్యాపింగ్ తన పై నే కాకుండా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, సినిమా నటుల పై, పారిశ్రామిక వేత్త ల పై కూడా చేశారని గుర్తు చేశారు. ఈ వ్యవహారం ను సీబీఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు.

# అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్‌ను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్

## హార్ట్ ఫెయిల్యూర్ కేర్ కోసం డాక్టర్ ఎస్వీకే నేతృత్వంలో మొట్టమొదటి ప్రత్యేక కేంద్రం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హృదయ సంబంధిత అరిత్మియాలు, అడ్వాన్స్‌డ్ హార్ట్ ఫెయిల్యూర్ సమస్యల గుర్తింపు, చికిత్స కోసం బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ లో 'అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్'ను శుక్రవారం ప్రారంభించారు. కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజీ క్లినికల్ డైరెక్టర్, ప్రఖ్యాత ఎలక్ట్రోఫిజియాలజిస్ట్ డాక్టర్ రామకృష్ణ ఎస్వీకే ఈ క్లినిక్‌కు నాయకత్వం వహించనున్నారు. ప్రముఖ వైద్యుల సమక్షంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్,ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ ప్రత్యేక క్లినిక్ గుండె సంరక్షణలో ఒక పెద్ద పురోగతి. ఇది ఏట్రియల్ ఫైబ్రిలేషన్, బ్రాడీకార్డియా, టాచీకార్డియా వంటి లయ సమస్యలతో బాధపడుతున్నవారికి, అలాగే ఆకస్మిక గుండె మరణం ప్రమాదం ఉన్న రోగులకు ప్రయోజనం చేకూర్చడానికి రూపొందించబడింది. ముఖ్యంగా గుండెపోటు, గుండె వైఫల్యం, వాల్వ్ లోపాలు, జన్యుపరమైన అరిథ్మియా సిండ్రోమ్‌ల చరిత్ర ఉన్న రోగులకోసమే ఈ క్లినిక్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ క్లినిక్‌లో అనేక విభాగాలు, ప్రోటోకాల్ ఆధారిత చికిత్సా విధానాలతో సేవలు అందిస్తున్నారు. ఇందులో ఈసిజి , హోల్టర్ మానిటరింగ్, టిఎంటి, ఎలక్ట్రోఫిజియాలజిస్ స్టడీస్, 3డి ఎలక్ట్రోఅనాటమికల్ మ్యాపింగ్ వంటి పరీక్షలు ఉన్నాయి. అలాగే పేస్‌మేకర్, ఇంప్లాంటబుల్ కార్డియోవర్టర్ డీఫిబ్రిలేటర్, కార్డియాక్ రీసింక్రొనైజేషన్ థెరపీ, కండక్షన్ సిస్టమ్ పేసింగ్ వంటి డివైస్ థెరపీలు అందుబాటులో ఉన్నాయి. ఇంటర్వెన్షనల్ చికిత్సలలో రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్, క్రయో అబ్లేషన్ చేయడం జరుగుతుంది. రోగుల దీర్ఘకాలిక సంరక్షణకూ ప్రత్యేక దృష్టి కల్పిస్తున్నారు. ఇందులో రిస్క్ ఫ్యాక్టర్ మోడిఫికేషన్, యాంటీకోగ్యులేషన్ మేనేజ్‌మెంట్, అలాగే ఇంప్లాంట్ చేసిన పరికరాల ఫాలోఅప్ వంటి సేవలు కలవు. అరిథ్మియా, గుండె వైఫల్యం వంటి సమస్యలు చాలాసార్లు సమయానికి గుర్తించకపోవడం లేదా సరైన విధంగా చికిత్స చేయకపోవడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. ఈ క్లినిక్‌లో రోగులకు నిర్మాణాత్మకంగా మూల్యాంకనం చేయడంతో పాటు, ప్రపంచంలో అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సలు అందిస్తున్నాం. ముందుగానే వ్యాధిని గుర్తించి చికిత్స మొదలు పెడితే, రోగుల ఆరోగ్య ఫలితాలు,జీవన నాణ్యత ను మెరుగుపర్చడం పూర్తిగా సాధ్యమవుతుందని బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ కార్డియాక్ ఎలక్ట్రోఫిజియాలజీ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ ఎస్వికె తెలిపారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ,"దేశంలోని అత్యంత విశ్వసనీయ మైన,ఆధునిక కార్డియాక్ ప్రోగ్రామ్‌లలో కేర్ హాస్పిటల్స్ ఒకటిగా గుర్తింపు పొందింది. గుండె సంరక్షణలో కొత్త ప్రమాణాలను స్థాపించడం మా లక్ష్యం. ఇప్పుడు ప్రారంభించిన అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్‌తో, ప్రపంచ స్థాయి అరిథ్మియా గుండె వైఫల్య చికిత్సను రోగులకు మరింత చేరువ చేస్తాం. ఈ క్లినిక్‌లో వారికి అత్యుత్తమ వైద్య సేవల తో పాటు, ఒకే చోట సౌలభ్యం, నాణ్యత, నమ్మకం అన్నీ అందుబాటులో ఉంటాయన్నారు. దేశంలో చాలా ఆసుపత్రులు ఎలక్ట్రోఫిజియాలజీ సేవలు అందిస్తున్నా, బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ ప్రారంభించిన అడ్వాన్స్‌డ్ హార్ట్ రిథమ్ క్లినిక్ మాత్రం హైదరాబాద్ నగరంలో రిథమ్ డిజార్డర్లు గుండె ఆగిపోవడమంతటి తీవ్రమైన పరిస్థితులకు రోగ నిర్ధారణ, చికిత్స, పర్యవేక్షణ, దీర్ఘకాలిక సంరక్షణను కలిపి అందిస్తున్న తొలి క్లినిక్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ క్లినిక్‌తో బంజారాహిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ అరిథ్మియా నిర్వహణలో కీలక భూమిక పోషిస్తోంది. కార్డియాక్ చికిత్సలో నూతన ప్రమాణాలను నెలకొల్పుతూ,ఈ ప్రాంతంలో ముందున్న ఆసుపత్రిగా నిలిచింది.

# తెలంగాణ ప్రతిభను వెలుగులోకి తెచ్చే 'ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్ 2025'





మాదాపూర్ మెజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రతిభావంతులను గుర్తించి గౌరవించేందుకు మాదాపూర్ లోని నోవాటెల్ హోటల్ లో రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించే 'ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డ్స్ 2025' కార్యక్రమానికి సంబంధించిన వివరాలను నిర్వాహకులు వెల్లడించారు. ఈ అవార్డులు రాష్ట్ర అభివృద్ధికి, సమాజ పురోగతికి విశేష కృషి చేసిన వ్యక్తులు, సంస్థలను సత్కరించడానికి ప్రతి సంవత్సరం అందజేస్తుండగా, ఈ ఏడాది 6వ ఎడిషన్‌లో మొత్తం 12 విభాగాల్లో అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కళలు, సంస్కృతి, స్వచ్ఛంద సంస్థలు, మహిళా శక్తి, బాల ప్రతిభ, వినోదరంగం, విద్య, స్టార్టప్‌లు, ఆరోగ్య సేవలు, ఆహార పానీయాలు, రిటైల్ రంగం, మౌలిక వసతులు, క్రీడలు వంటి విభాగాల్లో ఒక అచీవర్, ఒక ఎమర్జింగ్ ప్రతిభను ఎంపిక చేసి సత్కరించనున్నారు. గత ఏడాది 1,700 నామినేషన్లు, లక్షకు పైగా పబ్లిక్ ఓట్లు నమోదవ్వగా, ఈ ఏడాది ఆగస్టు 9 నుంచి 24 వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు తెలిపారు. జ్యూరీ సభ్యులుగా లక్ష్మీ నంబియార్ (సృష్టి ఆర్ట్ గ్యాలరీ స్థాపకురాలు), మీరా షెనాయ్ (యూత్‌జాట్స్ స్థాపకురాలు), డాక్టర్ పి. రఘురామ్ (కిమ్స్-ఉషాలక్ష్మి హాస్పిటల్), రాజ్ కందుకూరి (సినీ నిర్మాత), ఎం.వి. రమణ (డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ సీఈఓ), రమేష్ కాజ (స్టేట్ స్ట్రీట్ సీఐఓ), సందీప్ సుల్తానియ (ఆర్థిక కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వం), షాహ్ అజీమ్ హమీద్ (ఫెయిర్మోంట్ బిల్డర్స్ సీఈఓ), శ్రీవిద్య రెడ్డి గుణంపల్లి (నారాయణమ్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఉపాధ్యక్షురాలు), శ్రీనివాసరావు మహంకాళి (మాజీ సీఈఓ, టి-హబ్) ఉన్నారు. టైటిల్ స్పాన్సర్‌గా ఫెయిర్మోంట్ బిల్డర్స్, ప్రిన్సిపల్ స్పాన్సర్‌గా ఫ్రీడమ్ ఆయిల్ ఈ కార్యక్రమానికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. 2024 అవార్డుల ద్వారా సమకూరిన నిధులతో అల్వాల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2 తరగతి గదులు, మల్కాజ్గిరి ఎంసిపిఎస్ గర్ల్స్ పాఠశాలలో 3 తరగతి గదులు, అల్వాల్ ఎంసిపిఎస్ పాఠశాలలో 2 తరగతి గదులు, దేవరఫసల్వాద్ ఎంసిపియుపిఎస్ పాఠశాలలో 4 తరగతి గదులు నిర్మాణం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. 1997 నుంచి రౌండ్ టేబుల్ ఇండియా దేశవ్యాప్తంగా 3,782 పాఠశాలల్లో 9,272 తరగతి గదులు నిర్మించి, 10 మిలియన్లకు పైగా విద్యార్థుల విద్యాభ్యాసానికి దోహదపడిందని చెప్పారు. సెప్టెంబర్ 28న జరగనున్న గ్రాండ్ అవార్డ్స్ నైట్‌లో రాష్ట్ర ప్రతిభావంతుల కృషిని గుర్తించి సత్కరించనున్నట్లు, ఆసక్తిగల వారు తమ నామినేషన్లు అధికార వెబ్సైట్లకు ‌ కు పంపవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ వేదిక అర్హులైన వ్యక్తుల కృషి, ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, తెలంగాణ గర్వకారణాలను ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యమని తెలిపారు.

# బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్
- 10వ తేదీన రవీంద్ర భారతిలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాపన్న గౌడ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. జై గౌడ సంఘం అధ్యక్షుడు వట్టికోట రామారావు మాట్లాడుతూ.. జై గౌడ ఆధ్వర్యంలో ఆగస్టు 10వ తేదీ రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహిస్తున్నమని తెలిపారు. కార్యక్రమానికి రాజకీయ నాయకులు , మేధావులు, పలు గౌడ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.




# కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఉద్యమిద్దాం

## కార్మిక, రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నాలుగు లేబర్ కోడ్ లకు నిరసనగా ఈనెల 13వ తేదీన దేశవ్యాప్త పిలుపులో భాగంగా హైదరాబాదులోని నారాయణగూడ ఫ్లైఓవర్ కింద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశపద్మ, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర కార్మిక రైతు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 13వ తేదీన రాష్ట్ర రాజధానితో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వారు. సెప్టెంబర్ 22వ తేదీన నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రజాప్రతినిధులకు కార్మికులు రైతుల సమస్యల పైన వినతి పత్రాలు అందజేయాలని నవంబర్ 26వ తేదీన మరొక మారు సార్వత్రిక సమ్మెను సైతం నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి కలిగించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారగొని ప్రవీణ్ కుమార్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్వీ రమ, వంగూరు రాములు, టి యు సి ఐ నాయకులు వి ప్రవీణ్ కేవస్ ప్రదీప్, ఐ ఎఫ్ టి యు నాయకులు జి అనురాధ అరుణ, హెచ్ఎంఎస్ నాయకులు ఎండి అంజాద్, ఏఐకేఎంఎస్ నాయకులు ఎం వెంకన్న, తెలంగాణ రైతాంగ సమితి నాయకులు జక్కుల వెంకటయ్య, ఏఐఏడబ్ల్యూ యు నాయకులు ఆర్వి రాములు తదితరులు ఈ అరౌండ్ టేబుల్ సమావేశంలో ప్రసంగించారు.

# వేడుకలకు ఆహ్వానం...!! -విక్కీమాస్టర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :స్వాతంత్ర్యదినోత్సవం, శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనేందుకు ఆసక్తిగల బాలలు, ప్రతిభ గల వివిధ రంగాల వారిని ఆహ్వానిస్తున్నట్లు విక్కీమాస్టర్ పేర్కొన్నారు. బంగారు తెలంగాణ ఫోక్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సత్యం శివం సుందరం శీర్షికన నంది అవార్డును త్యాగరాయగానసభలో ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమం ఆగస్టు 15 సాయంత్రం 4గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయి. మూడురోజులపాటు ఈ వేడుకలు 15, 16, 17న నిర్వహిస్తున్నారు. ఈమేరకు సంస్థ వ్యవస్థాపకులు విక్కీమాస్టర్ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బాలలు ఈ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 6281966045 నెంబర్‌కు మరిన్ని వివరాలకోసం సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొనేవారు ఈ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

# శానిటేషన్ సిబ్బంది సేవలు అభినందనీయం

## కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్




కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : కాలనీల పరిశుభ్రత లో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బంది సేవలు అభినందనీయమని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని అనుపమ నగర్ కాలనీ సంక్షేమ సంఘం భవనంలో శుక్రవారం జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందికి జిహెచ్ఎంసి నుండి పంపిణీ చేస్తున్న రక్షణ పరికరాలను ఆమె చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం కాలనీలో పరిశుభ్రత పాటిస్తూ కాలనీవాసులకు ఎంతో మేలు చేస్తున్నారని తెలిపారు. వారు బాగుంటేనే కాలనీలో శుభ్రంగా ఉంటాయని ఈ సందర్భంగా సుజాత నాయక్ అన్నారు.

# రెసోనెన్స్, టాగ్‌హైవ్ 'రెసో-స్మార్ట్' ప్రారంభం

- స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ లక్ష్యం - ఇరవై వేల మంది విద్యార్థులకు లబ్ధి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : జేఈఈ, నీట్ కోచింగ్‌లో అగ్రగామి రెసోనెన్స్, శామ్‌సంగ్ మద్దతు ఉన్న ఎడ్‌టెక్ కంపెనీ టాగ్‌హైవ్ తో కలిసి స్మార్టర్, ఫాస్టర్ లెర్నింగ్ కోసం 'రెసో – స్మార్ట్'ను ప్రారంభించింది. ఇది కృత్రిమ మేధ ఆధారిత లెర్నింగ్ ప్రోగ్రాం. ఈ మేరకు సోమాజీగూడలోని హోటల్ మెర్క్యూరీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా మాట్లాడుతూ సాంకేతిక రంగంలో ఇది ఒక ముందడుగు అన్నారు. కృత్రిమ మేధ తరగతి గదుల్లో నేర్పే విధానంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఇరవై వేల మందికి పైగా విద్యార్థులకు లబ్ధి చేకూరనుందన్నారు. విద్యా రంగంలో సాంకేతిక విప్లవం అనవచ్చన్నారు. 'రెసో–స్మార్ట్' కేవలం సాంకేతికత మాత్రమే కాదని, ఇది విద్యార్థుల అధ్యయన విధానంలో ఒక సంపూర్ణ మార్పునకు నాంది అన్నారు. ప్రతి తరగతి గదిలో అడాప్టివ్ లెర్నింగ్‌ను తీసుకు రావడానికి రూపొందించామన్నారు. ఇది రెసోనెన్స్ విద్యా నైపుణ్యం, టాగ్‌హైవ్ కృత్రిమ మేధ సాంకేతికతతో విద్యార్థులకు అనుకూలంగా డేటా ఆధారిత విద్యా వాతావరణాన్ని అందిస్తుందని చెప్పారు. ఇది కంటెంట్‌ను సమగ్రంగా అందిస్తుందన్నారు. సమయాన్ని సమర్థవంతంగా వినియోగించేందుకు దోహదం చేస్తుందన్నారు. మొదటగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని మా క్యాంపస్‌ల అన్నింటిలో అమలు చేయనున్నామని చెప్పారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. ఇది ఉపాధ్యాయులకు విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు తోడ్పడుతుందని తెలిపారు.

జేఈఈ, నీట్ అభ్యర్థుల లక్ష్యంగా ఈ కార్యక్రమం ఉండనుందన్నారు. విద్యార్థులు మేధస్సుతో కూడిన అభ్యాస పద్ధతులకు చేరువవుతారన్నారు. ఇది వారి భావనాత్మక అవగాహనను మెరుగుపరచడం, ప్రదర్శనను మెరుగుపరచడం, పరీక్షలకు సిద్ధంగా ఉండేలా చేయడం వంటి ప్రయోజనాలను కలిగించనుందని వివరించారు. ఇన్నేళ్లుగా రెసోనెన్స్‌లో వినూత్నత ఆధారిత విద్యను నమ్ముతూ ముందుకు సాగుతున్నామన్నారు. టాగ్‌హైవ్ కలిసి రెసో–స్మార్ట్ ను అందుబాటులోకి తేవడం ద్వారా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా, ప్రభావవంతమైన విద్యను అందించాలన్న మా లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. కృత్రిమ మేధ అందించే తక్షణ విశ్లేషణలు, తెలివైన అభిప్రాయాలతో మా విద్యార్థులు విద్యలో అత్యుత్తమత సాధనకు మరింత సిద్ధంగా మారతారన్న విశ్వాసం ఉందన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో హైడ్రా అధికారుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఇటీవల కురుస్తున్న వర్షాలకు గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ, చిన్మయి మార్గ్ తది తర ప్రాంతాలలో వరద నీరు పొంగి పొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయమైనాయి. మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ నేతృత్వంలో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని, సమ స్యలను పరిశీలించారు. వర్షాకాలంలో వరద ముంపు నివారణకు చర్యలు తీసుకుంటు న్నామని హైడ్రాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బంది తో పాటు స్థానిక నాయకులు చిన్మయి మార్గ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఈనెల 22న ఈబీ5 వీసాలపై ప్రత్యేక సెమినార్

హైదరాబాద్, మేజర్ న్యూస్: అమెరికాలో స్థిర నివాసం కోసం పెట్టుబడి మార్గాన్ని ఎంచుకోవాలనుకునే భారతీయుల కోసం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణా హోటల్లో ఈనెల 22వ తేదీన ఇమ్మిగ్రెంట్ ఇన్వెస్టర్ ప్రోగ్రామ్‌పై ప్రత్యేక సెమినార్ నిర్వహించనున్నామని ప్రముఖ అమెరికా ఇమ్మిగ్రేషన్ న్యాయవాది నడదూర్ ఎస్ కుమార్ తెలిపారు. ఈ సెమినార్‌కు ప్రవేశం ఉచితం అన్నారు. అయితే, ముందస్తు నమోదు అవసరమన్నారు. ఈ సెమినార్ ద్వారా పెట్టుబడిదారులు, వృత్తి నిపుణులు, కుటుంబాలు ఈబీ–5 వీసా ప్రక్రియ, నియమావళి, పెట్టుబడుల ఎంపికలు, వలస అవకాశాలు తదితర అంశాలపై స్పష్టత పొందవచ్చన్నారు. ఈబీ–5 అర్హత నిబంధనలు, డైరెక్ట్ వెర్సస్ రీజినల్ సెంటర్ పెట్టుబడుల మధ్య తేడాలు, ఉద్యోగ సృష్టి అవసరాలు, టార్గెటెడ్ ఎంప్లాయ్మెంట్ ఏరియాలు, అవసరమైన డాక్యుమెంటేషన్, భారతీయ దరఖాస్తుదారులపై ప్రభావం చూపుతున్న తాజా మార్పులు ఈ సెమినార్లో ఉంటాయన్నారు. ఈబీ–5 వీసా పెట్టుబడిదారులకే కాకుండా, జీవిత భాగస్వాములు, పిల్లలకు కూడా అమెరికాలో స్థిర నివాసం పొందేందుకు అత్యంత విశ్వసనీయ మార్గాల్లో ఒకటన్నారు. ఈ సెమినార్ ద్వారా ఈ ప్రక్రియను అర్థం చేసుకునేలా చేయడం మా లక్ష్యమన్నారు. భారతీయ పెట్టుబడిదారులలో ఈబీ–5 వీసా పై ఆసక్తి గణనీయంగా పెరిగిందన్నారు. దీనికి ముఖ్య కారణాలు.. విద్యార్థి వీసాలపై అనిశ్చితి, హెచ్–1బీ వీసాల పెండింగ్లు, గ్రీన్ కార్డు ప్రక్రియ నెమ్మదిగా సాగడం అన్నారు. ఈ నేపథ్యంలో అమెరికాలో స్థిర నివాసం పొందాలనుకునే ఉన్నత ఆదాయ వర్గానికి చెందిన వ్యక్తులు తమ కుటుంబాలతో నమ్మదగిన, స్థిరమైన మార్గాలను వెతుకుతున్నారని పేర్కొన్నారు. ఫైనాన్షియల్ అడ్వైజర్లు, వెల్త్ మేనేజర్లు, అమెరికా వలసకు సంబంధించిన క్లయింట్లతో పని చేసే న్యాయ నిపుణులు కూడా ఈ సెమినార్‌కు హాజరయ్యేలా ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధి, శిక్షణలే ఉపాధికి బాటలు

## గీతం అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలలో స్పష్టీకరించిన ప్రభుత్వ అధికారులు






హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నైపుణ్యాభివృద్ధితో పాటు ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా మంచి ఉపాధి అవకాశాలను పొందవచ్చని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టీకరించారు. హైదరాబాదు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కెరీర్ గైడెన్స్ కేంద్రం (సీజీసీ), ఫుడ్ ఇండస్ట్రీ కెపాపిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సహకారంతో శుక్రవారం ఒకరోజు అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలను నిర్వహించాయి. విద్యార్థులకు అప్రెంటిస్ షిప్ అవకాశాలను పరిచయం చేయడం తో పాటు పరిశ్రమ యొక్క డిమాండ్లకు అనుగుణంగా వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా సాగిన ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వంలోని పలు విభాగాల అధికారులు పాల్గొని,తగిన మార్గదర్శనం చేశారు. తెలంగాణ ప్రాంతీయ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఆర్డీఎస్డీఈ) అధికారి వి.వి. సతీష్ రెడ్డి జాతీయ అప్రెంటిస్ షిప్ శిక్షణా పథకం (ఎన్ఏటీఎస్)గురించి పలు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం నిర్మాణాత్మక, ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా ఉపాధిని పెంచడంపై దృష్టి పెడుతుందని చెప్పారు. ఈ శిక్షణ విద్యా పరిజ్ఞానం, కార్యాలయ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని రెడ్డి వివరించారు. తాజా పట్టభద్రులు, డిప్లొమా పూర్తిచేసిన వారిని ఉద్యోగానికి సిద్ధం చేసేలా తగిన నైపుణ్యాలను అందిస్తుందని, స్వయంగా వ్యవస్థాపకులుగా ఎదిగేలా కూడా దోహదపడు తుందని చెప్పారు. ప్రాథమిక, ఉద్యోగ శిక్షణ వంటి రెండు విధాలుగా సాగే ఈ కార్యక్రమం లో ముందస్తు నైపుణ్య శిక్షణ లేని వారితో పాటు నిర్దిష్ట సాధనాలు,యంత్రాలు, పరికరాలను నిర్వహించడంలో నైపుణ్యాన్ని పెంపొందిస్తామన్నారు. నైపుణ్యం కలిగి శ్రామిక శక్తిని నిర్మించడంలో అప్రెంటిస్ షిప్ పాత్రను వివరించడంతో పాటు, దానికి ఆన్ లైన్ ద్వారా ఎలా దరఖాస్తు చేయాలో మార్గదర్శనం చేసే వీడియోను జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎస్డీసీ) సమన్వయకర్త పూనమ్ వర్మ ప్రదర్శించారు. ఫుడ్ ఇండస్ట్రీ కెపాపిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సీనియర్ మేనేజర్ పుష్పితా రాణా తమ కార్పొరేషన్ చేపడుతున్న పలు కార్యక్రమాలు, కోర్సుల వివరాలను వెల్లడించడంతో పాటు వివిధ అప్రెంటిస్ షిప్ నమూనాలను విడమరచి చెప్పారు. ఆహార రంగంలో ఆహార భద్రత నిర్వహణ వ్యవస్థలు (ఎఫ్ఎస్ఎంఎస్) శిక్షణ అవకాశాలను కూడా చర్చించారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో, కెరీర్ మార్గాలు, పరిశ్రమ అంచనాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై లోతైన అవగాహనను ఆ అధికారులు కల్పించారు. కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత బాల్ స్వాగతోపన్యాసంతో ఆరంభమైన ఈ కార్యక్రమం, లైఫ్ సైన్సెస్ విభాగం(ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) సమన్వయకర్త డాక్టర్ జి. నిహారిక వందన సమర్పణతో ముగిసింది. సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతా రెడ్డి, ఫుడ్ సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆహ్వానం...!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భాగ్యనగర్ ఉత్సవ్ సమితి నూతన కార్యవర్గమ్ పూర్వ గవర్నర్ బండారు దత్తాత్రేయను రాం నగర్ లోని ఆయన స్వగృహం లో కల్సారు.రావినూతల Tshirt ప్రధాన కార్యదర్శి కే.అగర్వాల్ ఉపాధ్యక్షులు ఆలే భాస్కర్ కార్యదర్శి బాదం మహిపాల్ రెడ్డి నాయిని బుచ్చిరెడ్డి జీ.ఆనంద గౌడ్ వైకుంఠం శ్రీరామ్ వ్యాస్ సభ్యులు గణేష్ ఉత్సవ సమితి..పాల్గొన్నారు.వీరిని బండారు ఆత్మీయంగా సత్కరించి అభినందించారు.ఉత్సావాలకు బండారును కమిటీ ప్రతినిధులంతా ఆహ్వానించారు.

ఖైరతాబాద్ డివిజన్ ఎర్రమంజిల్ ఐ.పి. క్వార్టర్స్ వద్ద నిర్మిస్తున్నటువంటి పోచమ్మ దేవాలయంలో శుక్రవారం దేవాలయం యొక్క గడప పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంకి టి పి సి సి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని, తదుపరి అక్కడ జరుగుతున్నటువంటి పనులను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్



### నగర పోలీస్ కమిషనరేట్‌లో

# మెగా రివార్డ్స్‌లను అందజేసిన నగర పోలీస్ కమిషనర్ సి.వి.ఆనంద్

**జనవరి నెలనుంచి జూన్ నెల వరకు కేసులను పరిష్కరించడంలో గణనీయమైన కృషి చేసిన 446 మందికి రివార్డుల ప్రదానం**






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: 2025 సంవత్సరం జనవరి నెలనుంచి జూన్ నెలవరకు వివిధ కేసులను గుర్తించి,వాటిని పరిష్కరించడంలో ఎంతో గణనీయంగా కృషి చేసిన వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 446 మంది అధికారులు,సిబ్బందికి నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ శుక్రవారం నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఐసిసిసి భవనంలోగల ఆడిటోరియంలో ప్రత్యేకంగా "మెగా రివార్డ్స్ ప్రధానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాల్గొని అందరిని ఘనంగా సత్కరించి, మెగా రివార్డ్స్‌ను అందజేసి,ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. మెగా రివార్డ్స్ అందుకున్న వారిలో ఇద్దరు ఏ.సి.పి.లు, 49 మంది ఇన్‌స్పెక్టర్లు,38 మంది ఎస్.ఐ.లు,21మంది ఏ.ఎస్.ఐ.లు,30 మంది హెడ్ కానిస్టేబుల్స్, 220మంది కానిస్టేబుళ్లు,11 మంది హోమ్ గార్డ్స్,25 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లు,అసిస్టెంట్ ప్రాసిక్యూటర్లు,మరో ఐదుగురు ఇతర సిబ్బంది ఉన్నారు. నగర పోలీస్ కమీషనరేట్‌లో ప్రస్తుత సవాళ్ళను ఏదుర్కొంటూ,విధి నిర్వహణలో నిర్వహించిన ఉత్తమ పనితీరును గుర్తించేందుకుగాన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా ఈ మెగా రివార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు నగర పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తున్నందుకు, ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. నగరంలో 80లక్షల జనాభాతో,వివిధ రకాల నేరస్తులతో కూడిన నగరంలో అందరికి న్యాయం చేయడం అసాధ్యమైన పని అయినప్పటికి,మన పోలీసులు ఇందులో ఎంతో రాణిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. మనం ప్రతి రోజు ఏదో ఒక బందోబస్తు,భద్రతా ఏర్పాట్లతో చాలా బిజీగా ఉంటామని, నగరంలో ఏప్పుడు ఏలాంటి నేరాలు జరిగినా ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి, కేసులను త్వరగా పరిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. మనమంతా కల్సి చేసిన ప్రయత్నాలవల్లే హైదరాబాద్ నగర పోలీసులకు ఎంతోప్రశంసలు దక్కడమే కాకుండా దేశంలోనే చెప్పుకోదగ్గ గుర్తింపు లభిస్తుందన్నారు. ఇంత పెద్ద నగరంలో మన పోలీసులు తమ విధులకు అంకితమై,నింతరం కృషి చేయడంవల్లే సమాజంలో శాంతి,ప్రశాంతత నెలకుందని, మన నగరంలో జనాభా వేగంగా పెరుగుతుందని,24/7 వ్యాపార సముదాయాలు, అర్థరాత్రివరకు కూడా ప్రజలు రోడ్లపై సంచరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. విధుల నిర్వహణలో హైదరాబాద్ సిటీ పోలీస్ అధికారులు చూపిస్తున్న అంకితభావం,నిబద్ధతను ప్రశంసించి, కేసుల గుర్తింపులోనూ,పరిష్కారంలోనూ విశేష కృషి చేసి విజేతలుగా నిలిచిన రివార్డ్ గ్రహీతలను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. మన నగరంలో ఉమెన్ సేఫ్ట్ వింగ్, సైబర్ క్రైమ్ వింగ్‌లు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయని, నగరంలోని ప్రతి విభాగం అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది నేరాలను అదుపు చేయడానికి కేసులను చేధించడానికి ఎంతో కృషి చేసినందుకు తాను వారందరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు కమీషనర్ క్రైమ్ పి. విశ్వ ప్రసాద్,సి.సి.ఎస్. డి.డి. ఎన్. శ్వేత,ఇతర అధికారులు,రివార్డు గ్రహీతలు,వారి కుటుంబీకులు పాల్గొన్నారు.

## వరద సహాయక చర్యలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: కుండపోత వర్షం కారణంగా హయత్ నగర్ హైవేపై రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండడంతో వీరభద్ర కాలనీ ముఖద్వారం వద్ద భూగర్భ డ్రైనేజీ ట్రంక్ లైన్ పగిలి జాతీయ రహదారి కుంగింది. దీంతో సమాచారం అందుకున్న స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ పోలీస్, జలమండలి అధికారులకు సమాచారం అందించి సహాయక చర్యల్లో పాల్గొన్నారు. వాహనాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా భారీ కే ట్స్ ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో హైడ్రా 7702078739, కార్పొరేటర్ కార్యాలయం 76740 31973, డిఆర్‌ఎఫ్ 90001 13667, విద్యుత్ శాఖ (హయత్ నగర్) 87124 72353, విద్యుత్ శాఖ (శాంతి నగర్ సెక్షన్ టభాగ్యలత ఊ)87124 72354 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. సహాయక చర్యలు ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, జలమండలి అధికారులు డీజీఎం రాజ్ గోపాల్, మేనేజర్ రాజు, సూపెర్వైసోర్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ గ్రౌండ్ ప్రారంభం





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ డివిజన్లోని సూర్య నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన సన్లైట్ మూన్ లైట్ బాక్స్ క్రికెట్ గ్రౌండ్ను శుక్రవారం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్ నగర్ ఎస్ హెచ్. ఓ.నాగరాజుగౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి సత్యనారాయణ, నాయకులు వస్పరి వెంకటేష్, నరసింహ, ఎర్ర శ్రీకాంత్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### శేరిలింగంపల్లి ప్రజలకు ఎమ్మెల్యే గాంధీ రాఖీ పండుగ శుభాకాంక్షలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : రాఖీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలంతా ఘనంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావాన్ని ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రాఖీ కట్టడం గొప్ప సాంప్రదాయమని మంత్రి అన్నారు. ఇది అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముళ్ళు జరుపుకునే మహత్తరమైన ఆత్మీయ పండుగ. రక్షాబంధన్ సంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజలు సహోదర తత్వాన్ని మరింత పెంచుతుందని ఎమ్మెల్యే గాంధీ ఆకాంక్షించారు.

### రాఖీ పండుగ ఉత్సాహంగా జరుపుకున్న గవర్నమెంట్ ఐటీఐ మల్లేపల్లి మహిళా సిబ్బంది



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని గవర్నమెంట్ ఐటీఐ మల్లేపల్లి మహిళా సిబ్బంది, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ఏఎస్ఓ జ్యోతి కలిసి, టీజీవో జిల్లా అధ్యక్షుడు ఎం.బి. కృష్ణ యాదవ్‌కు రాఖీ కట్టి అన్నాచెల్లెల అనుబంధాన్ని గుర్తుచేశారు. ఈ సందర్భంగా వారు అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్ని గురుకులాలాలకు

# సెలవు ప్రకటించాలి

### విశ్వహిందూ పరిషత్

సోమాజిగూడ/మేజర్ న్యూస్: హైదరాబాద్: రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలతో పాటు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు దినం ప్రకటించాలని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.విహిప్ నాయకులు పేర్కొన్నట్లు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు కుటుంబ సభ్యులతో రాఖీ పండుగ జరుపుకునే అవకాశం లేక బాధపడుతున్నారని, ఇది వారి చదువుపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పందించి, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ రోజున వెంటనే సెలవు ప్రకటించాలని కోరారు.

# ప్రతిభావంతులకు స్ఫూర్తి పురస్కారాలు

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సాహిత్యంబీ సంగీతంబీ నృత్యంబీ సేవాబీ ఆర్ట్సబీ కళాబీ జర్నలిజంబీ విద్యబీ వైద్యబీ మహిళాబీ తదితర రంగాల్లో రాణిస్తున్న వారికి ప్రముఖ వైతాళికుల పేరుతో స్ఫూర్తి పురస్కారాలు ఇవ్వనున్నాం. ఆసక్తి కలిగిన వారు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి వెంటనే పేరు నమోదు చేసుకోగలరు. హైద్రాబాద్ లో ప్రోగ్రామ్ ఉంటుంది. దీనికి ఏజ్ తో సంబంధం లేదు. రిజిస్ట్రేషన్ కోసం సంప్రదించండి 868860 3130 8096677409. వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్. మరియు వసుంధర విజ్ఞాన వికాస మండలి (రిజిస్టర్) నిర్వాహకులు మధుకర్ వైద్యుల తెలిపారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072